# బ్రతుకు ధర్మం

## మాడుగుల కృష్ణకుమారి



ఎనవున్స్‌మెంటు వినగానే హడావుడిగా ప్లాట్ ఫారం మీదికి వచ్చాడు మాధవయ్య రైలు స్టేషనులోకి ఎంటరవటం చూసి తన చొక్కా మీద చినుగు కన్పడకుండా జాగ్రత్తగా మరో సారి కండువా సర్దుకుని, చేతి సంచీ తడుముకుని వస్తున్న ట్రయిన్‌కేసే ఆత్రంగా చూస్తున్నాడు రైలు ఆగగానే ఆయన దృష్టి తనక్కావల్సిన



వ్యక్తికోసం కంపార్టుమెంటుల వెంబడి పరుగు తీసింది

"ఉరేయి మాధవా? ఇక్కడ" అన్నకేక విని "నా పిచ్చికానీ, వాడు థర్డు క్లాసులో ఎందుకు వుంటాడు" అనుకుని వేగంగా ఫస్ట్ క్లాసువైపు నడిచాడు

చిరకాలంగా కల్సుకన్న మిత్రులిరువురు పది నిమిషాలపాటు తన్మయావస్థలో మునిగిపోయారు మాటల మధ్య "నేను వచ్చే నెలలో రిటైర్ అవబోతున్నానురా" అని భారంగా చెప్పే మాధవయ్య మాటలకు ఘొల్లున నవ్వాడు రంగనాథం

"ఇంకా ఎందుకురా ఈజంజాటం? హాయిగా ఉండక నేను చూడు బొంబాయిలో సెటిల్ అయ్యానా, హైదరాబాద్ వచ్చితనదగ్గరవుండమని మావాడు ఒకటే గోల అనుకో నామటుకు నాకు అదిష్టంలేదు మనకు ఓపిక వున్నప్పుడు మన కాళ్ళ మీద నిలబడాలికానీ ఎదుటివాళ్ళమీద ఆధారపడకూడదురా నా ప్రిన్సిపుల్ ఇది నువ్వు రిటైర్ అవుతున్నావు అంటే నీలో శక్తి నశించింది అనికాదు, రూల్ ప్రకారం వాళ్ళ డ్యూటీ వాళ్ళు చేస్తారు అయినా పెరిగే వయసుతో ఎంతకాలం శ్రమపడతావు చెప్పు అసలు విషయం మర్చిపోయాను ఈ చేతి కర్ర నీకోసం కొన్నాను" అని మాధవయ్యకి ప్రజంట్ చేశాడు

కృష్ణుని దగ్గరకు అటుకులు పట్టుకు వెళ్ళిన కుచేలునిలా ముడుచుకుపోతూ సంచిలోని అరటిపళ్ళుతీసి రంగనాథానికి ఇచ్చాడు

"ఓరి! నీకెంత గుర్తురా నాకు ముగ్గిన అరటిపళ్ళు ఇష్టమని" ఆప్యాయంగా తింటున్న మిత్రుడికేసి ప్రేమగా చూస్తుండిపోయాడు మాధవయ్య

ఇక్కడ దిగి మా ఇంట్లో ఓ పూట వుండి వెళ్ళమని అందామనిపించినా తన ఆర్థిక స్థితి గుర్తుకువచ్చి ఆగిపోయ్యాడు

"నేను అసలు మీ ఇంట్లో వుండేవాడిని, కాని టైములేదు వైజాగ్ వెళ్ళి అమ్మాయిని చూసి మళ్ళీ వెంటనే వెళ్ళిపోవాలి నువ్వు మరోలా అనుకోవద్దు స్టేషన్‌కు వచ్చినందుకు చాలా సంతోషమురా రిటైర్‌మెంటు గురించి నువ్వేమీ దిగులుపడవద్దు ఏ మాత్రం అవసరం వచ్చినా నాకు లెటర్ వ్రాయి" చెపుతూ కదులుతున్న రైలు ఎక్కేశాడు రంగనాథం

స్నేహితుడు కన్పించేటంతవరకు చెయ్యి వూపుతూనే వున్నాడు మాధవయ్య ఇంటికి తిరిగివస్తున్న ఆయన మనసులో ఆలోచనలు ఈగల్లాగా ముసురుకుంటున్నాయి

చిన్నప్పటి నుంచి ఒక్కలా వున్నాడు రంగనాథం స్నేహంలో అయితే ఇద్దరు కలిశారు కానీ ఆస్థి, అంతస్తు, చదువులో ఇద్దరివి ఉత్తర, దక్షిణ ధృవాలె స్కూల్‌ఫైనల్ ముగించి పైకి చదివే స్తోమత లేక, తనీ మాస్టరీ గిరిలో పడ్డాడు వాడు పై చదువులు చదివి విదేశాలకు వెళ్ళి బొంబాయిలో పెద్ద ఉద్యోగం సంపాదించాడు వాడి అదృష్టంతో పాటు ఉన్న ఆస్థి, అంతస్తు మరింత రెట్టింపు అయినాయి సమవయస్కులైనా ఇద్దరికి ఎంత తేడా? బాధ్యతల బరువుతో తను అప్పుడే ముసలివాడయ్యాడు ఖరీదయిన బట్టలతో రంగనాథం మరింత అందంగా, ఆరోగ్యంగా వున్నాడు తన

స్నేహితుడంత అదృష్టవంతుడు బహుశా ఎవ్వరూ ఉండరేమో! దేనికి చీకు చింతా లేని జీవితం వాడిది

ఆలోచనలతోనే ఇల్లు దగ్గరకు చేరాడు.

"అన్నయ్య దగ్గర్నుండి ఉత్తరం వచ్చింది నాన్నా" అంటూ కవరు చేతికిచ్చింది కూతురు పూర్ణ

పూజ్యులయిన నాన్నగార్కి,

మీ కుమారుడు సత్యం నమస్కరించి వ్రాయినది మీరు రాసిన ఉత్తరంచేరి సంగతులు తెల్పినవి మీ కోడలి ఆరోగ్యము ఏమాత్రం బాగుండలేదు మళ్లీ నెల తప్పింది ముగ్గురు అమ్మాయిల తర్వాత, ఈసారైనా మీకు మనవడ్ని అందించాలని మా కోరిక మీరు రిటైర్ అవుతున్నారని తెల్పి నేను చాలా బాధపడ్డాను ముఖ్యంగా మీకు రాసేది మీరు ఎక్స్‌టెన్షనల్ సర్వీసుకై ఎందుకు ప్రయత్నించకూడదు? లోగడ మీరు రాసినట్లుగా మీరందరు నాదగ్గరకు రావటాన్కి నాకే అభ్యంతరము లేదు కానీ ఈ సిటీలో నాకొచ్చే జీతంతో జరగటం చాలా కష్టతరం ఆ విషయం మీకు తెల్సును కొన్నాళ్లపాటు మీరు అక్కడే వుంటే ఉభయులకు శ్రేయస్కరం వీలు వెంబడి నేను డబ్బు పంపటానికి ప్రయత్నిస్తాను మీరు మరోలా అనుకోవద్దని మనవి అమ్మను, చెల్లాయిని అడిగానని చెప్పండి మీ కోడలు తన నమస్కారములు, పిల్లలు తాతయ్యకు, నాయనమ్మకు ముద్దులు చెప్పమన్నారు

పి ఎస్ ఎక్స్‌టెన్షనల్ సర్వీస్ విషయం మాత్రం ఎట్టిపరిస్థితిలో మర్చిపోవద్దు — గట్టిగా ప్రయత్నించండి

ఇట్లు,
మీ కుమారుడు, సత్యం

ఉత్తరం పూర్తి చేసిన మాధవయ్య నిస్త్రాణగా వాలుకుర్చీలోకి జారిపొయ్యాడు

"అబ్బాయి ఏంరాశారండీ? మీరు రిటైర్ అవగానే తన దగ్గరకు వచ్చేయమన్నాడా?" అని ఎంతో ఆతృతగా అడుగుతున్న భార్య మాటలకు సమాధానంగా

"అమ్మా పూర్ణా! మీ అమ్మకి ఉత్తరం చదివి విన్పించు తల్లీ" అని తిరిగి కళ్లు మూసుకుండిపోయాడు'

ఒక్క సారిగా వీచిన గాలికి చేతిలోని కవరు ఎగిరిపోయింది చేతలోని ఉత్తరంలాగే చేతికందిన కొడుకు కూడా ఎగిరిపొయ్యాడు నిర్లిప్తంగా నవ్వుకున్నాడాయన కానీ ఆ నవ్వు వెనుక నలిగి పోతున్న మనసు బాధ ఆయనలోని మనసుకే తెలుసు మూసుకున్న కళ్ళ వెనుక ఉత్తరంలోని మాటలే పదే పదే మనసులో తిరుగుతున్నాయి

ఎంత బాగా రాశాడు సత్యం 'రిటైర్ అయిన మిమ్మల్ని పోషించటం చాలా కష్టం' అని ఒక్క ముక్కలో చెప్పాడు తను మళ్ళీ ఎక్స్‌టెన్షనల్ సర్వీసుకు గట్టిగా ప్రయత్నించమని సలహా ఇచ్చాడు తనిప్పుడు చేస్తున్నది అదే సర్వీసన్న విషయం వాడికి గుర్తులేక పోవటం, ఆశ్చర్యమేమరి తల్లిదండ్రులనే అదనపు భారాన్ని భరించటాన్కి ఇష్టపడని వాడి మనసు, మరి వాడి కుటుంబంలో మరో బిడ్డని ఆహ్వానించటాన్కి ఎలా ఒప్పిందో? అసలు తను సత్యానికి ఉత్తరం రాయటం ఎంత వరకు సమంజసం అని ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకున్నాడు

నిద్రాహారాలు లేకుండా, అనుక్షణం శ్రమించి ఎన్నో కష్టాలకు ఓర్చి అందమయిన తోటను తయారుచేసిన మాలి ఆ తోటలోని చెట్టు నీడన విశ్రాంతి కోరటం అత్యాస కాదే? నువ్వు నా ఛాయలకే రావటానికి వీల్లేదు, అని ఆ తోట నిరాదరణ చూపిస్తే ఆ మాలి గుండె తట్టుకోకలదా? అలాగే వుంది తన పరిస్థితి కూడా ఇప్పుడు

రెక్కలు వచ్చిన పక్షి గూటి నుంచి వెళ్ళే ముందు, తనకు రెక్కలు రావటాన్కి కారకులైన


ESTD Phone · 512

**Sri Venkateswara Technical Agricultural Training College,**

**Post Box No. 30, Chilakaluripet-522616, GUNTUR (Dist.)**

SSC, INTER విద్యార్థులారా!


ఎస్ ఎస్ సి, ఇంటర్ పరీక్షలు అక్టోబరులో వ్రాసి ఖాళీగా వున్న విద్యార్థులకు మరియు 7th నుండి డిగ్రీ వరకు ఏ ఒక్కటి పూర్తి చేసినవారైననూ ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖవారు నిర్వహించు అగ్రికల్చరల్ కోర్సునందు ఉచిత శిక్షణ ఇవ్వబడుచున్నది 55 సం‖లకు రిటైర్మెంట్ తగ్గించినందున ఈ శిక్షణ పొస్టైన వారికి వెంటనే ఎన్నో ప్రభుత్వ ఉద్యోగావకాశాలు వున్నవి స్త్రీలు కూడా ఈ శిక్షణకు అర్హులే శిక్షణలో చేరినవారికి పాఠములు అన్నియు ఉచితముగా పోస్టులో పంపబడును

పూర్తి వివరాలకు, అప్లికేషన్ ఫారాలకు 10 రోజులలోగా పై మా అడ్రస్‌కు రూ 4/- MO ద్వారా పంపి పొందవచ్చును

**PRINCIPAL.**




రు. 40,000 విలువచేసే బహుమతులు గెలవండి.



మొదటి బహుమతి
రాజదూత్ మోటార్ సైకిల్ లేదా రు 9000/- నగదు

రెండవ బహుమతి
టూ-ఇన్-వన్ స్టీరియో లేదా రు 4000/- నగదు



110 కాన్సొలేషన్ బహుమతులు
(i) ఎలక్ మిక్సర్ గ్రైండర్, తగ్గింపు ధర రు 300/- లేదా
(ii) ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ రు 220/- లేదా



ఈ ప్రకటన ధ్యేయం అమ్మకాలను పెంచటం
ఈ క్రింద మూడు వరుసల్లో, ఏ వరుసనుంచి కూడినా 57 వచ్చే విధంగా 15 నుంచి 23 వరకే అంకెలు వాడేం
18+23+16 = 57 ఉదాహరణ!
17. 19 21
22 15 20
మీరు చేయవలసిందల్లా ఇదే విధంగా ఎటు చూసినా 60 వచ్చే విధంగా మూడు వరుసల్లో 16 నుంచి 24 వరకూ అంకెలను వాడాలి.

నిబంధనలు
ఒక కుటుంబం నుంచి ఒకే ఒక ఎంట్రీ మాత్రమే అంగీకరిస్తాం ఫలితాలు తెలవగానే విజేతలకు తెలియజేస్తాం యాజమాన్యం వారిది తుది నిర్ణయం మీ ఎంట్రీలను 10 రోజుల్లో పంపండి మీ చిరునామాను ఇంగ్లీషులోగాని, హిందీలోగాని మాత్రమే వ్రాయండి

**PRIMIER ELECTRONICS**
Post Box No 2715, Karol Bagh, New Delhi-5

వారిని మర్చిపోవటం అన్యాయం కాదు ఆ పక్షుల బాధ ఏమోకానీ మనసున్న మనిషిగా తన బాధ మాత్రం వర్ణనాతీతం

ఒక్కసారిగా ఆయన మనసు ఎదురు తిరిగింది

ఎందుకు తనలో తను ఇంతగా మథనపడి పోతున్నాడు? వృత్తిరీత్యా రిటైర్ అవుతున్నాడు కానీ, జీవితంలోంచి రిటైర్ అవటంలేదు కదా జీవితం గడిచి జీవనం గడవటాన్కి ఏదో ఒకటి చెయ్యక తప్పదు బాధ్యతలు పూర్తికాని తనలాటి వాడు జీవితాంతం శ్రమించక తప్పదేమో రంగనాథం అన్నట్లుగా తనలో శక్తి ఇంకా ఇంకి పోలేదుగా

''మనకు ఓపిక ఉన్నప్పుడు మన కాళ్ళమీద నిలబడాలికానీ ఎదుటివాడిమీద ఆధారడకూడదు'' అన్న మిత్రుడి మాటలే పదేపదే మనసులో మెదిలాయి ఒక్కసారి మాధవయ్యలో ఏదో నూతనోత్సాహం పొంగి పొర్లింది కుర్చీ పక్కనే ఉన్న చేతికర్రను ఆప్యాయంగా తడిమాడు జీవిత సత్యాన్ని తన మిత్రుడెంత చక్కగా చెప్పాడు? లేచి నిలబడ్డాడు చేతికర్ర ఆసరాతో ఠీవిగా అటు ఇటు అడుగులు వేశాడు చేతికి ఎంతో ఆసరాగా అన్పించింది చేతికి అందివచ్చిన

## బ్రతుకు ధర్మం

కొడుకు కాదు పొమ్మన్నా చేతికర్ర మాత్రం మంచి శక్తి నిచ్చింది

ప్రపంచధర్మంగా వివాహం చేసుకుని, ప్రకృతిధర్మంగా బిడ్డలను కని వాళ్ళని పెంచి పెద్దవాళ్ళను చేసి, ప్రయోజకులుగా చెయ్యటం జన్మనిచ్చిన తల్లితండ్రులుగా తమ కర్తవ్యం వాళ్ళ ఉన్నతికి ఆనందించటమే తమ ధర్మం అంతే కానీ వాళ్ళనుంచి తిరిగి ఏదీ ఆశించకూడదని ఈ కలియుగం చెపుతోంది

రిటైర్ అయిన మరుక్షణంనుంచి వేరే ఎక్కడన్నా పన్లో చేరాలి ఏ కష్టం అయినా చేసి తనపై ఆధారపడ్డ వాళ్ళను బ్రతికించుకోవాలి—

క్రితం రోజు ఎవరో ప్రైవేటు చెప్పటాన్ని రమ్మన్న విషయం గుర్తుకువచ్చి చేతికర్రను ఊగించుకుంటూ, కొత్త ఆశతో, నూతన ఉత్సాహంతో ఠీవిగా అడుగులు వేస్తున్న ఆయన చెవులకు—

''ఎండవేళ భోజనమయినా చెయ్యకుండా మళ్ళీ ఎక్కడికండీ?'' అనే భార్య మాటలు ఏ మాత్రం వినబడనట్లుగా ముందుకు కదిలి పోతున్నాడు స్థిర నిశ్చయానికి వచ్చిన వ్యక్తిలా మాధవయ్య ★

### అతివృద్ధుడు!

జపానుకు చెందిన షిగిబియో ఇజుమి ఎక్కువ కాలం జీవించటంలో కొత్త రికార్డును సాధించాడు 1865, జూన్ 29న జన్మించిన ఇజుమి వయస్సు ప్రస్తుతం 118 సంవత్సరాల నాలుగు నెలలు గిన్నిస్ బుక్ ఇతడిని ప్రపంచంలోనే అతివృద్ధుడిగా 1980లోనే గుర్తించింది ఆయన టొకునోషిమా నగరంలో కొడుకు, కోడలు, మనవడుతో కలసి జీవిస్తున్నాడు ఆయన సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉన్నట్లు డాక్టర్లు తెలియచేశారు అయితే, జలుబు చేయకుండా మాత్రం ఆయన జాగ్రత్తగా ఉండాలి ఆయన ఫొటోను నవంబరు నెలలో విడుదలయిన గిన్నిస్ బుక్ కవర్ పేజీపై వేశారు





# ఋణము లభించును !!!

తనఖాలు / తాకట్టులు / గ్యారంటర్లు అవసరము లేకుండగను మరియు తనఖాలు/తాకట్టులు/గ్యారంటర్లతోను, వివిధ శ్రేణీలలో, ఋణములు 10 సంవత్సరములలో తీర్చేటట్లు లభించును వివరముల కొరకు స్టాంపులు అతికించిన స్వంత చిరునామా గల కవరుతో ఈ క్రింది అడ్రసునకు ఇంగ్లీషులో వ్రాయండి

**Box No W-4,**

**C/o Andhra Sachitra Vara patrika,**

**VIJAYAWADA-520 003.(A P)**